క్లుప్తంగా

మొగిలీశ్వరస్వామి సేవలో జెడ్పీ చైర్మన్

బంగారుపాళెం: మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీమొగిలీశ్వరస్వామి వారిని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన జెడ్పీ చైర్మన్‌ను ఆలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి కామాక్షమ్మ, మొగిలీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. 21 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు సహదేవనాయుడు, విజయకుమార్‌రెడ్డి, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

బడికి పూర్వవిద్యార్థుల విరాళం


సీసీ కెమెరాలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలంలోని బీఎన్ఆర్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఆదివారం 1997–98 బ్యాచ్ విద్యార్థులు రూ.60వేలు విలువ చేసే సీసీ కెమెరాలు అందజేశారు. వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ శ్యామ్, అరవింద్, స్టాండ్లీ, గికిబాబు, బాలక్రిష్ణ, శేషాద్రి, రంగనాథం, రాజకుమార్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

త్రైతసిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

బంగారుపాళెం: మండల కేంద్రంలో ఆదివారం త్రైతసిద్ధాంత భగవద్గీత గ్రంథాలపై బంగారుపాళెం కమిటీ–2 సభ్యులు ప్రచారం చేశారు. కమిటీ అధ్యక్షుడు ధనంజయ మాట్లాడుతూ, సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని భగవద్గీత సారాంశమన్నారు. సమాజంలో కులమతాలను రూపుమాపి, ప్రజల మధ్య అసమానతలను తొలగించడానికి భగవద్గీత పఠనం చేయాలన్నారు.

ప్రేమ్‌కుమార్‌కు పీహెచ్‌డీ


డాక్టరేట్ అందుకుంటున్న ప్రేమ్‌కుమార్

పూతలపట్టు: మండల కేంద్రానికి చెందిన గోవిందస్వామి కుమారుడు ప్రేమ్‌కుమార్ ఈ నెల 22న హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పొందారు. 'పవర్ ఎఫిషియెంట్ హైబ్రిడ్ సర్క్యూట్ టోపాలజీస్ ఫర్ హై స్పీడ్ ఫుల్ డూప్లెక్స్ చిప్ టు చిప్ ఇంటర్ కనెక్ట్స్' అనే అంశంపై డాక్టర్ విజయశంకర్ పసుపురెడ్డి, ప్రొఫెసర్ ఘనశ్యామ్ కృష్ణ పర్యవేక్షణలో ఆయన పరిశోధనలు చేశారు. దీంతో ఆయనకు డాక్టరేట్ అందించారు.

కంటి చూపును కాపాడుకుందాం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు


చిత్తూరు రూరల్: సకాలంలో కంటి పరీక్షలు చేయించుకుని కంటి చూపును కాపాడుకుందామని శ్రీజైన్ సంఘ నిర్వాహకులు సుభాష్ జైన్ అన్నారు. చిత్తూరు నగరం రాములుగుడివీధిలోని సంఘ మందిరంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎస్వీ అరవింద్ ఐ ఆస్పత్రి వైద్యులచే కంటి పరీక్షలు చేశారు. వారిలో లోపాలున్నవారిని గుర్తించి ఆపరేషన్‌కు రెఫర్ చేశారు. క్యాంపునకు మొత్తం 136 మంది హాజరు కాగా 69 మంది ఆపరేషన్‌కు ఎంపికై నట్లు, వారికి ఉచిత సేవలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్, విశాల్, సాగర్, ప్రవీణ్, లలిత్ పాల్గొన్నారు.

అయోధ్య రామయ్య అక్షింతల ఊరేగింపు


అయోధ్య రామయ్య అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

యాదమరి: మండల కేంద్రలో అయోధ్య రామయ్య అక్షింతలను భక్తులు ఊరేగించారు. అయోధ్య నుంచి సీతారామ లక్ష్మణ ఆలయం నుంచి అక్షింతలు యాదమరికి విచ్చేయగా వాటిని మండల కేంద్రంలోని కర్పగ వినాయక స్వామి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి యాదమరిలో వెలసిన సీతారామలక్ష్మణ ఆలయంలోకి తీసుకెళ్లి భద్రపరిచారు. త్వరలో భక్తులకు పంచి పెట్టనున్నట్లు వివరించారు.




చిత్తూరు: దీపాలు వెలిగిస్తున్న భక్తులు, **కాణిపాకం:** లింగాకారంలో దీపాలు వెలిగిస్తున్న అధికారులు, **చిత్తూరు:** సప్తకనికలమ్మకు పండ్లతో అలంకరణ, **యాదమరి:** ప్రత్యేక అలంకరణలో షిరిడీసాయి బాబా, **బంగారుపాళెం:** బురుజుపై వెలుగుతున్న కార్తీక దీపం

నింగిని తాకిన కార్తీక కాంతులు

- చిత్తూరులో కార్తీక పౌర్ణమి వేడుకలు
- భక్తి ప్రపత్తులతో దీపారాధన
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు

చిత్తూరు రూరల్: ఇంటింటా కార్తీక దీపోత్సవంతో జిల్లా కళకళలాడింది. ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశేష అలంకరణలో అమ్మవారు కనువిందు చేశారు. భక్తులు భక్తి ప్రపత్తులతో దీపారాధన చేశారు. ఆనవాయితీగా కొండలపై దీపం వెలిగించారు. ఈ వేడుకతో ఆలయాలు భక్తజనంతో పోటెత్తాయి. నగరంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సప్తకనికలమ్మ ఆలయం, దుర్గాంబ, ముత్యాలమ్మ, శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయం, కుళందీశ్వరస్వామి, నాగేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీక పూజలు విశేషంగా నిర్వహించారు. దేవతామూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం భక్తులు నిష్టతో దీపారాధన చేసి వ్రతం ఆచరించారు. పలు ఆలయాల్లో లక్ష దీపోత్సవం చేశారు. ఈ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వీరి రాకతో ఆలయాలు కిటకిటలాడాయి. స్వామి దర్శనానికి భారీగా క్యూకట్టారు. శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణను ఘనంగా నిర్వహించారు. చెంగల్రాయ కొండపై దీపారాధన చేశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఇంటింటా దీపాలు వెలిగించారు.

దీపోత్సవం ప్రారంభం

చిత్తూరు నగరంలోని 75 దొడ్డిపల్లిలో ఉన్న శ్రీ సప్తకనికలమ్మ ఆలయంలో ఆదివారం కార్తీక దీపోత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం దుశ్శాలువలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

కందగిరి కొండపై..

గుడిపాల: పలు ఆలయాల్లో వైభవంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కందగిరి కొండపై ఉన్న సుబ్రమణ్యస్వామి సమేత వళ్లియమ్మ ఆలయంలో ఆదివారం కార్తీక దీపోత్సవం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. పల్లూరు, కట్టకిందపల్లెలో ఉన్న గంగమ్మ ఆలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కార్తీక దీపోత్సవం భక్తులను ఆకట్టుకుంది.

పౌర్ణమి పూజలు

యాదమరి: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి శ్రీ అయప్ప, షిరిడీ సాయి బాబా ఆలయంలో పౌర్ణమి పూజలు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో వెలసిన శ్రీ అయ్యప్ప, షిరిడీ సాయిబాబా విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.


తవణంపల్లె: సిద్ధేశ్వర కొండపై వెలుగుతున్న కార్తీక జ్యోతి

సిద్ధేశ్వర ఆలయంలో..

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరు సమీపంలో ఉన్న ఆవల కొండపై వెలసిన శ్రీ సిద్ధేశ్వర ఆలయంలో ఆదివారం కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఉదయం సిద్ధేశ్వర స్వామికి అభిషేకం చేశారు. స్వామికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యం సమర్పించారు. ముందుగా భక్తులు శ్రీ వినాయక స్వామికి అభిషేకం పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జి.కొత్తూరు భక్త బృందంచే శివరామ కోటి కీర్తనలు చేయించారు. భక్తులు మధ్యాహ్నం కార్తీక వనభోజనాలు చేశారు. సాయంత్రం కొండపైన కార్తీక దీపాన్ని వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

మొగిలి దేవరకొండపై..

బంగారుపాళెం: మండలంలోని మొగిలి శివాలయానికి అనుబంధ ఆలయమైన దేవరకొండపై ఆదివారం సాయంత్రం కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకొండపై వెలసిన పార్వతీ సమేత శ్రీ జలకంఠేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య దేవరకొండ బురుజుపై కార్తీకదీపాన్ని వెలిగించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మొగిలి శివాలయంలో శ్రీకామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మహిళలు శివాలయం ముందు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఆలయం ఆవరణలోని నెల్లి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రదక్షిణలు చేపట్టారు. కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని భజన కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు కార్తీక పౌర్ణమి మహోత్సవం

చిత్తూరు రూరల్: కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు శ్రీకాలభైరవ ట్రస్టు చైర్మన్ వెంకటేశులు తెలిపారు. చిత్తూరు నగరంలోని శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ ఆ ట్రస్టు సభ్యులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఉదయం ఏకాదశి రుద్రాభిషేకం, 33 రకాల ద్రవ్యాలతో అభిషేకం, మహా హారతి పూజలు శాస్త్రోక్తంగా జరిపిస్తామన్నారు. సాయంత్రం దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అర్చకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.






చిత్తూరు: సప్తకనికలమ్మ ఆలయంలో పోటెత్తిన భక్తులు, అమ్మవారి సేవలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, **బంగారుపాళెం:** మొగిలిలో భక్తులకు అన్నదానం, దేవరకొండపై విశేషాలంకరణలో పార్వతీదేవి సమేత జలకంఠేశ్వర స్వామి

ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షలకు అనూహ్య స్పందన

పూతలపట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షలకు అనూహ్య స్పందన లభించింది. స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఈ పరీక్షలకు పూతలపట్టు, పెనుమూరు, ఐరాల మండలాలకు చెందిన 8 వతరగతి విద్యార్థులు 117 మంది హాజరయ్యారు. వీరిలో మొదటి ర్యాంక్ పెనుమూరు మండలంలోని ఎల్‌కేపీ పూరుకు చెందిన హేమశ్రీ, రెండవ ర్యాంకు పూతలపట్టు మండలం పి.కొత్తకోట పాఠశాలకు చెందిన జయకిషోర్, మూడో ర్యాంకు ఎల్‌కేపీపూరుకు చెందిన ప్రవీణ్‌కు వచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

బోర్డుపై బ్యానర్ తొలగింపు


బ్యానర్ తొలగించిన సూచిక బోర్డు

పూతలపట్టు: 'సూచిక బోర్డులో టీడీపీ బ్యానర్' అనే శీర్షికతో సాక్షిలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు ఆ బ్యానర్లను తొలగించారు. పూతలపట్టు నుంచి రంగంపేట క్రాస్ మధ్యలో అధికారులు నేషనల్ హైవే సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే ఆ బోర్డులో టీడీపీ నాయకులు బ్యానర్ ఏర్పాటు చేశారు. దీనికి వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి బ్యానర్లను తొలగించారు.

ఈచనేరిలో భూ ఆక్రమణల తొలగింపు

తవణంపల్లె: మండలంలోని ఈచనేరి రెవెన్యూ లెక్కల దాఖలాలో ప్రభుత్వ పొరంబోకు భూమిలో ఉన్న దారి, కుంట ఆక్రమణలను ఆదివారం రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య తొలగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూ రీసర్వే డీటీ వెంకటరమణ, డీటీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, చారాల, ఈచనేరి ప్రజల సహకారంతో ఆక్రమణలో ఉన్న భూమికి వేసిన కంచెను, చెట్లను జేసీబీతో తొలగించి చదును చేశారు.

బాలప్పకు జ్యోతీరావు పూలే అవార్డు

బంగారుపాళెం: ఉమ్మడి రాష్ట్ర పాలఏకరి అధ్యక్షులు దివంగత పాళెం బాలప్పకు జ్యోతీరావు పూలే–2023 అవార్డు లభించినట్లు ఆయన కుమారుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీప్రసన్నకుమార్ తెలిపారు. దివంగత బాలప్ప చేసిన సేవలకు గుర్తింపుగా ఆదివారం ఢిల్లీలోని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు, విశ్రాంత జడ్జి కృష్ణప్ప ఆయన తనయుడు లక్ష్మీప్రసన్నకుమార్‌కు అవార్డును అందజేశారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం





చిత్తూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద, కణ్ణన్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఎంఈఓలు, **ఐరాల:** నివాళులర్పిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి మేయర్ అముదతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలకు ఆయన ఆశాజ్యోతి అని మేయర్, ఎమ్మెల్యే కొనియాడారు. రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి సంక్షేమ పథకం అందరికి అందే విధంగా ముఖ్యమంత్రి జగనన్న పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, పార్టీ ఎస్సీసెల్ నగర అధ్యక్షులు శేఖర్, నాయకులు మున్నా, లక్ష్మణస్వామి, కిరణ్, షరీఫ్, ప్రేమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం

చిత్తూరు కలెక్టరేట్ : దేశప్రజలందరికీ సామాజిక న్యాయం అందేలా రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డా.బీఆర్.అంబేడ్కర్ అని చిత్తూరు ఎంఈఓ సెల్వరాజ్ అన్నారు. నగరంలోని బీఎస్.కణ్ణన్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఎంఈఓ 2 మోహన్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు గుర్తింపు, గౌరవం కోసం రాజ్యాంగాన్ని అందజేసిన మహనీయుడు అంబేడ్కర్ అని అన్నారు. హెచ్ఎం తులసిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని పెద్ద దళితవాడలో సీపీఐ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, హరిక్రష్ణమూర్తి, రామమూర్తి, గజేంద్రబాబు, బాలాజీరావు, కృష్ణమూర్తి, రాజేంద్ర, మేఘనాథం, కోదండ రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం మహోన్నతమైనది

బంగారుపాళెం: భారత రాజ్యాంగం మహోన్నతమైనదని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఉష, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

గొప్ప దార్శనికుడు అంబేడ్కర్

ఐరాల: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వారపు సంత వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాణిపాకం సచివాలయంలో సర్పంచ్ శాంతి సాగర్‌రెడ్డి, స్థానిక నేతలతో కలిసి ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పూతలపట్టు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గౌరి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దేవిక, సర్పంచులు మణి, రామతులసీ, ప్రిన్సిపల్ రమేష్, నాయకులు రామమూర్తి, జీవరత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ కళాశాలలో...

గుడిపాల: రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సీఎస్ఆర్ కళాశాల కరస్పాండెంట్ లోకేష్ అన్నారు. రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11నెలల 18రోజులు సమయం పట్టిందన్నారు. ప్రజాప్రతినిధుల బాధ్యతలు, న్యాయశాఖ పరిధి అధికారాలను తెలియజేసేదే రాజ్యాంగం అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్, అధ్యాపకులు మీనాకుమారి, రేవతి, సుజాత, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.





పూతలపట్టు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, **చిత్తూరు:** ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, **గుడిపాల:** రాజ్యాంగ దినోత్సవంపై మాట్లాడుతున్న ప్రిన్సిపల్

ప్రభుత్వం ఏం చేసిందో అదే చెప్పండి

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలిస్తూ, సంక్షేమ పథకాలతో అభివృద్ధి వైపు నడిపిస్తున్న జగనన్న ఏం చేశారో అదే చెప్పండి చాలు అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని చెడుగా చెప్పడమే ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందన్నారు. జగనన్న పాలనలో జరుగుతున్న మంచిని చెబితే చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నవీన్, జిల్లా కో కన్వీనర్లు ద్రాక్షాయిణి, దినేష్‌రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్లు ఉదయ్‌కుమార్‌రెడ్డి, శివ, కో–కన్వీనర్లు నాగేంద్ర, శివారెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్లు సాయిప్రతాప్ గౌస్‌బాషా పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి


ఇంటింటికీ వెళ్లి ప్రజాభిప్రాయం సేకరిస్తున్న నాయకులు

గుడిపాల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థమయ్యే విధంగా వివరించి చైతన్యవంతం చేస్తున్నామని మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ అన్నారు. మండలంలోని 197రామాపురం సచివాలయం పరిధిలో ఆదివారం ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహసారధులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరించారు.

కరణం విమలకు కళామిత్ర పురస్కారం


పురస్కారం అందుకుంటున్న కరణం విమల

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరానికి చెందిన రచయిత్రి కరణం విమల ఆదివారం కళామిత్ర రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన కళామిత్ర మండలి 17వ వార్షికోత్సవంలో ఆమె పాల్గొన్నారు. అక్కడ ఆమెకు రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం లభించింది.